GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
# టి-మీడియా
T MEDIA
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్ : బుధవారం- ఫిబ్రవరి 14-2024 పేజీలు : 3

## బీహార్‌లో ఎంఐఎం నేత కాల్చివేత



**టీ మీడియా, పిబ్రవరి 13, పాట్నా:** బీహార్‌లోని ఎంఐఎం పార్టీ నేత అబ్దుల్ సలామ్ అలియాస్ అస్లమ్ ముఖియాను కాల్చివేశారు. ఈ ఘటన బీహార్‌లోని గోపాల్‌గంజ్‌లో జరిగింది. అబ్దుల్ సలామ్ ఆ రాష్ట్ర ఎంఐఎం కార్యదర్శిగా ఉన్నారు. గోపాల్‌గంజ్ జిల్లా అధ్యక్షుడు కూడా. అయితే బైక్ మీద వచ్చిన కొందరు దుండగలు కాల్పులు జరిపినట్లు పోలీసులు చెబుతున్నారు. ఈ ఘటన పట్ల సిట్‌ను ఏర్పాటు చేశారు. నిందితుల్ని అరెస్టు చేసేందుకు రెయిడ్స్ చేస్తున్నట్లు తెలిపారు. తూటాలకు బలైన వ్యక్తిని ఎంఐఎం నేతగా గుర్తించామని, ఈ కేసులో దర్యాప్తు ముమ్మరం చేశామని ఎస్డీపీవో ప్రంజల్ కుమార్ తెలిపారు. అస్లమ్ కాల్చివేత ఘటనను ఖండిస్తూ ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ట్వీట్ చేశారు.



# చలో ఢిల్లీ రైతులపై... నిర్బంధం

## టియ్యర్ గ్యాస్ ప్రయోగం

### మార్చ్ కు మద్దతు తెలిపిన రాకేష్ తికాయిత్

**టీ మీడియా, పిబ్రవరి 13,న్యూఢిల్లీ :** శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రైతులపై పోలీసులు టియర్‌గ్యాస్ ప్రయోగించారు. ఢిల్లీలోని పంజాబ్ హర్యానా సరిహద్దుకు వేలాది మంది రైతులు చేరుకున్నారు. అయితే రైతులు ఢిల్లీలోకి రాకుండా సరిహద్దుల్లో బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఆగ్రహించిన రైతులు అంబాలాలోని శంబు సరిహద్దు వద్ద అడ్డుగా ఉంచిన బారికేడ్లను విరగ్గొట్టేందుకు యత్నించారు. వారిపై హర్యానా పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించారు. కొందరు రైతులను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. పంజాబ్, హర్యానా సరిహద్దుల్లో భారీ భద్రతా దళాలతో పాటు వాటర్ కెనాన్‌లను మోహరించినట్లు తెలిపారు. పంటలకు కనీస మద్దతు ధర సహా పలు డిమాండ్లు నెరవేర్చాలంటూ పార్లమెంటు వరకు ట్రాక్టర్ ర్యాలీ చేపట్టేందుకు రైతులు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే.

మంగళవారం ఉదయం 10 గంటలకు పంజాబ్‌లోని ఫతేగఢ్ సాహిబ్ నుంచి వేలాదిమంది రైతులు ట్రాక్టర్లతో ఢిల్లీ చేరుకున్నారు. అలాగే సంగ్రూర్ నుంచి మరో బృందం ఢిల్లీ చేరుకుంది. న్యూఢిల్లీ : శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రైతులపై పోలీసులు టియర్‌గ్యాస్ ప్రయోగించారు. ఢిల్లీలోని పంజాబ్ -హర్యానా సరిహద్దుకు వేలాది మంది రైతులు చేరుకున్నారు. అయితే రైతులు ఢిల్లీలోకి రాకుండా సరిహద్దుల్లో బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఆగ్రహించిన రైతులు అంబాలాలోని శంబు సరిహద్దు వద్ద అడ్డుగా ఉంచిన బారికేడ్లను విరగ్గొట్టేందుకు యత్నించారు. వారిపై హర్యానా పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించారు. కొందరు రైతులను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. పంజాబ్, హర్యానా సరిహద్దుల్లో భారీ భద్రతా దళాలతో పాటు వాటర్ కెనాన్‌లను మోహరించినట్లు తెలిపారు. పంటలకు కనీస మద్దతు ధర సహా పలు డిమాండ్లు నెరవేర్చాలంటూ పార్లమెంటు వరకు ట్రాక్టర్ ర్యాలీ చేపట్టేందుకు రైతులు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే.

### మార్చ్‌కు మద్దతు ప్రకటించిన రాకేష్ తికాయత్

పంజాబ్ రైతుల ఢిల్లీ ఛలో నిరసనకు ఉత్తరప్రదేశ్‌కు చెందిన భారతీయ కిసాన్ యూనియన్ (బికెయు) అధ్యక్షుడు రాకేష్ తికాయత్ మద్దతు ప్రకటించారు. " దేశంలో అనేక రైతు సంఘాలు ఉన్నాయి. భిన్నమైన సమస్యలపై అవి పోరాటం చేస్తున్నాయి. ఢిల్లీ ఛలో పాదయాత్ర చేపడుతున్న రైతులకు ప్రభుత్వం ఇబ్బందులు కలిగిస్తే.. వారివెంట మేము ఉంటాము. వారు ఎన్నటికీ ఒంటరి కాదు " అని కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి హెచ్చరిక జారీచేశారు. నల్ల చట్టాలకు వ్యతిరేకంగా 2020/21 సంవత్సరాల్లో చేపట్టిన నిరవధిక ఆందోళనల్లో పాల్గన్న కీలక నేతల్లో రాకేష్ తికాయత్ ఒకరు. రైతుల డిమాండ్లపై ఫిబ్రవరి 16న భారత్ బంద్‌కు తికాయత్ గత నెల పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. కనీస మద్దతు ధరలపై చట్టపరమైన హామీ డిమాండ్‌ను పరిష్కరించకుంటే.. నల్ల చట్టాలకు వ్యతిరేకంగా చేపట్టిన ఆందోళనల కంటే పెద్ద స్థాయిలో ఆందోళన చేపడతామని గతంలో హెచ్చరించారు. రైతులతో చర్చలు జరపాలని బికెయు జాతీయ అధ్యక్షుడు, రాకేష్ తికాయత్ సోదరుడు నరేష్ తికాయత్ ప్రభుత్వాన్ని కోరారు. "దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం చర్చలు జరపాలి. రైతులకు గౌరవం ఇవ్వాలి. ఈ సమస్యను సామరస్యంగా పరిష్కరించేందుకు కేంద్రం యత్నించాలి" అని అన్నారు.

మంగళవారం ఉదయం 10 గంటలకు పంజాబ్‌లోని ఫతేగఢ్ సాహిబ్ నుంచి వేలాదిమంది రైతులు ట్రాక్టర్లతో ఢిల్లీ చేరుకున్నారు. అలాగే సంగ్రూర్ నుంచి మరో బృందం ఢిల్లీ చేరుకుంది.

### ఆరు నెలల రేషన్, డీజిల్‌తో కదిలిన రైతులు

వేలాది మంది రైతులు ఢిల్లీ బాటపట్టారు. ఢిల్లీ ఛలో మార్చ్ కోసం రైతులంతా బయలుదేరారు. కనీసం ఆరు నెలలకు సరిపడా ఉన్న రేషన్, డీజిల్‌తో ట్రాక్టర్లు బయలుదేరుతున్నాయి. అంబాలా-శంబు, కనౌరి-జింద్, దాబ్‌వాలీ బోర్డర్ రూట్లో ట్రాక్టర్లు ముందుకు వెళ్తున్నాయి. ప్రభుత్వం, పోలీసులు తమ సహనానికి పరీక్ష పెట్టినా డిమాండ్లు నెరవేరేవరకు నిరసన కొనసాగిస్తామన్నారు. చిన్నసూది నుండి సుత్తి వరకు , రాళ్లను పగల గొట్టేపరికరాలు సహా కావాల్సినవన్నీ తమ ట్రాక్టర్లలో ఉన్నాయని, ఆరు నెలలకు సరిపడా రేషన్, డీజిల్‌తో తాము తమ స్వస్థలాల నుంచి బయలుదేరామని గురుదాస్‌పూర్‌కు చెందిన రైతు హర్భజన్ సింగ్ తెలిపారు. తనతో పాటు హర్యానాలోని తన సోదరులకు కూడా సరిపడినంత డీజిల్ నిల్వలు ఉన్నాయని అన్నారు. ట్రాక్టర్ యాత్రను అడ్డకునేందుకు డీజిల్ అందకుండా చేస్తున్నారని రైతులు తెలిపారు. పంజాబ్‌లోని ఫతేగర్ సాహిబ్ నుంచి వందల సంఖ్యలో ట్రాక్టర్లు బయలుదేరాయి. వాళ్లంతా శింబు సరిహద్దు నుండి వెళుతున్నారు. మరో బృందం మేహల్ కలన్ దారిలో కన్నౌరి సరిహద్దు దిశగా వెళ్తున్నారు. ట్రాక్టర్లలో యువకులు, మహిళలు, వృద్ధులు కూడా ఉన్నారు.

## ఈ 'వ్యవస్థ'తో కొందరికే ప్రయోజనం

- కాంగ్రెస్ నేతరాహుల్ గాంధీ



**టి మీడియా, ఫిబ్రవరి 12,సుర్గుజా:** దేశంలోని 'వ్యవస్థ'తో కొంతమంది మాత్రమే ప్రయోజనం పొందుతున్నారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కేంద్రంపై ధ్వజమెత్తారు. మిగిలిన వారంతా పన్నులు చెల్లిస్తూ, ఆకలితో చనిపోతున్నారని అన్నారు. ఏవిషయాన్నైనా వ్యతిరేకిస్తూ గొంతెత్తితే.. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి), సిబిఐ, ఐటి శాఖ దాడులను ఎదుర్కోవల్సిందేనని అన్నారు. తన భారత్ జోడో న్యారు యాత్రలో భాగంగా మంగళవారం ఛత్తీస్‌గఢ్‌లోని సుర్గుజా జిల్లాలోని ఉదయపూర్ ప్రాంతంలో రాహుల్ మాట్లాడారు. దేశంలో 24 గంటలూ ప్రజలకు అన్యాయం జరుగుతుంటే హింస, విద్వేషాలు వ్యాపిస్తున్నాయని అన్నారు. ప్రజలు గ్రహించ లేకపోతే , దోపిడీ నిరంతరం ఓ ప్రక్రియలా జరుగుతూనే ఉంటుందని అన్నారు. మీరు ప్రతిరోజూ దేశ నిధి నుండి ఎంత నగదు పొందుతున్నారు అని రోజులు మూడుసార్లు మీకు (ప్రజలు) మీరే ప్రశ్న వేసుకోవాలి. రోజంతా పోరాటం, ప్రయత్నం తర్వాత ఎంత రాబడి పొందుతున్నారో తెలుసుకోండి. పదిరోజుల తర్వాత మిమ్మల్ని ఒక వ్యవస్థ నిర్వీర్యం చేస్తోందని, దానికి సూత్రధారుడిగా ప్రధాని మోడీ ఉన్నారని మీకు తెలుస్తుంది" అని అన్నారు. వ్యవస్థ ప్రజలను ఎలా దోచుకుంటుందో ఓ చిన్న ఉదాహరణతో వివరించారు. ఓ వ్యక్తి మార్కెట్‌కు వెళ్లినపుడు.. ముగ్గురు దొంగలు అతని వాలెట్‌ను దోచుకోవాలనుకున్నారు. మొదటి దొంగ ఆ వ్యక్తి దృష్టి మరలుస్తాడు. ఇదే విధంగా వ్యవస్థ మిమ్మల్ని తప్పుదోవ పట్టిస్తోంది. అదే సమయంలో రెండో దొంగ మీ వాలెట్ దొంగిలిస్తాడు. జిఎస్‌టి, నోట్లరద్దు రెండూ దోచుకోవడమే. నువ్వు తిరిగి ప్రశ్నిస్తే.. మూడో దొంగ నిన్ను రెండు సార్లు కొడతాడు. ఒకవేళ నువ్వు దుకాణదారుడివిగా ఉండి భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తే.. ఇడి, సిబిఐ, ఐటి దాడులతో బెదిరింపులు వస్తాయి " అని అన్నారు.

## పిల్లిని కాదు.. పులిలాగా పోరాడే వ్యక్తిని

- కట్టే కాలే వరకు ప్రజల కోసం ఆరాటం
- ఇది ఉద్యమ పోరాట సభ
- నీళ్లు లేకపోతే తెలంగాణ కు బ్రతుకు లేదు
- మాజి ముఖ్యమంత్రి కెసిఆర్



**టి మీడియా, ఫిబ్రవరి 13,నల్లగొండ :** బహిరంగ సభలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అద్దంకి-మర్రిగూడ బైపాస్ వద్ద కృష్ణా జలాల పరిరక్షణకు మంగళవారం నిర్వహించిన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. కాలు విరిగినా కట్టే పట్టుకొని నల్లగొండకు వచ్చానని అన్నారు. ఇది రాజకీయ సభ కాదని.. ఉద్యమ సభ, పోరాట సభగా పేర్కొన్నారు. కృష్ణా జలాల్లో చావో రేవో తేల్చుకోవాల్సిన సమయం వచ్చిందని అన్నారు. 24 ఏళ్లుగా పక్షిలాగా తిరుగుతూ రాష్ట్రం మొత్తం చెప్పానని గుర్తుచేశారు. నీళ్లు లేకపోతే తెలంగాణ ప్రజలకు బతుకు లేదని చెప్పారు. ఫ్లోరైడ్ వల్ల నల్లగొండ ప్రజల నడుములు వంగిపోయాయని.. ఫ్లోరైడ్ బాధితులను ఢిల్లీకి తీసుకెళ్లి నాటి ప్రధానికి చూపించామని తెలిపారు. స్వరాష్ట్రం ఏర్పాడ్డాక బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే నల్లగొండలో ఫ్లోరైడ్ సమస్య తీరిందని చెప్పారు. ఇప్పుడు నల్లగొండ ఫ్లోరైడ్ రహిత జిల్లాగా అవతరించిందని అన్నారు. కొందరు ఓట్లు వచ్చినప్పుడే ప్రజల వద్దకు వస్తారని తెలిపారు. కానీ, తాము అలా కాదని నిత్యం ప్రజల్లో ఉండే వ్యక్తులమని చెప్పారు. ఖమ్మం, నల్లగొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల జీవన్మరణ సమస్య కృష్ణా జలాలు అని వెల్లడించారు. పోరాటం చేసి.. రాష్ట్రం తెచ్చి.. పదేళ్లు పాలించామని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఎవరికీ తక్కువ చేయలేదని గుర్తుచేశారు. నా ప్రాంత్రం, నా గడ్డ అనే ఆరాటం ఉంటే ఎక్కడివరకైనా పోరాటం చేయవచ్చని అన్నారు. పక్కనే కృష్ణమ్మ ఉన్నా.. ఫలితం లేకపాయే అనే పాట స్వయంగా తానే రాశానని తెలిపారు. బస్వాపూర్ ప్రాజెక్టు పూర్తయ్యింది.. డిండి ప్రాజెక్టు పూర్తి కావొచ్చిందని అన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 80 శాతం పూర్తయ్యాయని తెలిపారు. ఏడాది పాటు తాత్కాలిక ప్రాతిపదికన కృష్ణా జలాలు కేటాయించారని వెల్లడించారు. నాకు చేతనైనా కాకపోయినా.. కట్టే కాలేవరకు తెలంగాణ కోసం పోరాడుతానని ప్రకటించారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా తెలంగాణకు అన్యాయం జరుగనివ్వను అని అన్నారు. పులిలాగా పోరాడుతాను తప్పా.. పిల్లిలాగా ఇంట్లో ఉండబోను అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలకు తెలిసో.. తెలియకో పాలిచ్చే బర్రెను కాదని.. దున్నపోతును ఎన్నుకున్నరని సెటైర్ వేశారు.

## పీఎం సూర్య ఘర్ పథకం ప్రారంభం

### -ప్రతినెలా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్

### -ప్రధాని నరేంద్ర మోడీ



**టి మీడియా, ఫిబ్రవరి 12,హైదరాబాద్:** సామాన్య పౌరులపై కరెంట్ ఛార్జీల భారం తగ్గించేలా, సౌర విద్యుత్ వినియోగాన్ని మరింత విస్తరించేందుకు ఈ ఏడాది బడ్జెట్‌లో కేంద్రం కీలక ప్రకటన చేసింది. కోటి ఇండ్లకు ఉచిత విద్యుత్తును అందించేందుకు వీలుగా 'పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజ్లీ యోజన' పథకాన్ని ప్రకటించింది. తాజాగా ఆ పథకాన్ని ప్రారంభించింది. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ.. సంబంధిత **pmsuryaghar.gov.in** వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. "మరింత స్థిరమైన అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం 'పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజ్లీ యోజన' పథకాన్ని ప్రారంభిస్తున్నాం. రూ. 75 వేల కోట్ల పెట్టుబడితో తీసుకొస్తున్న ఈ ప్రాజెక్ట్‌తో.. ప్రతినెలా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందించి కోటి కుటుంబాల్లో వెలుగులు నింపాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీని కింద అందించే సబ్సిడీలను నేరుగా ప్రజల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తాం. రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థ ఏర్పాటుకు బ్యాంకుల నుంచి భారీ రాయితీపై రుణాలు పొందొచ్చు. ప్రజలపై ఎలాంటి వ్యయభారం ఉండదని హామీ ఇస్తున్నాం" అని ప్రధాని మోదీ 'ఎక్స్ (ట్విటర్)'లో వెల్లడించారు.

## కిడ్నీ వ్యాధిగ్రస్తునికి సాయం

**టీ మీడియా, ఫిబ్రవరి 13 గోదావరిఖని:** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని గణేష్ నగర్ ప్రాంతానికి చెందిన ఆ గుర్ల సతీష్ జన్మదిన సందర్భంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న కార్పొరేషన్ పరిధిలోని శివాజీ నగర్ కు చెందిన దస్తగిరికి మంగళవారం వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ సురభి శ్రీధర్ మాట్లాడుతూ కిడ్నీ బాధితులు ఎప్పుడు ఏ క్షణం ఏం జరుగుతుందో అని భయపడుతూ జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. ఎలాంటి పోషణ లేక కిడ్నీ బాధితుల కుటుంబాలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన చెందారు. కిడ్నీ బాధితులకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించి ఆదుకోవాలని కోరారు. అగొర్ల సతీష్ జన్మదిన సందర్భంగా సేవ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని తెలిపారు. తమ సంస్థ పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకుంటున్నామని డాక్టర్ సురభి శ్రీధర్ పేర్కొన్నారు.



## తమిళనాడు మంత్రి సెంథిల్ బాలాజీ రాజీనామా



**టీ మీడియా, పిబ్రవరి 13, చెన్నై:** తమిళనాడు మంత్రి సెంథిల్ బాలాజీ మంగళవారం ఉదయం తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఈ విషయాన్ని డీఎంకే పార్టీ వర్గాలు ధృవీకరించాయి. మనీలాండరింగ్ కేసులో అరెస్టయి జైలులో ఉన్న ఆయన మరో రెండు రోజుల్లో మద్రాస్ హైకోర్టులో బాలాజీ బెయిల్ పిటిషన్ విచారణకు రానున్న నేపథ్యంలో ఆయన తన మంత్రి పదవికి రాజీనామా చేయడం? చర్చనీయాంశమైంది. న్యాయపరమైన చిక్కుల వల్లే బాలాజీ తన మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చినట్లు తెలుస్తోంది. గత ఏడాది జూన్ 14న మనీలాండరింగ్ కేసులో బాలాజీని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)అరెస్టు చేసింది. గత అన్నాడీఎంకే ప్రభుత్వ హయాంలో బాలాజీపై చెన్నై క్రైమ్ బ్రాంచ్ పోలీసులు క్యాష్ ఫర్ జాబ్ స్కామ్ కేసు నమోదు చేశారు. ఈ కేసులో మనీలాండరింగ్ జరిగిందన్న ఆరోపణలపై ఈడీ బాలాజీని అరెస్టు చేసింది. అరెస్టయి జైలులో ఉన్నప్పటికీ బాలాజీని సీఎం స్టాలిన్ మంత్రివర్గంలోనే కొనసాగించారు. పోర్ట్‌ఫోలియో మాత్రం కేటాయిం?చలేదు. అయితే దీనిపై హైకోర్టు ఇటీవల అసంతృప్తి వ్యక్తం చేసింది. బాలాజీని మంత్రి పదవిలో కొనసాగించే విషయమై మరోసారి ఆలోచించాలని సీఎం స్టాలిన్‌కు కోర్టు సూచించింది. దీంతో బెయిల్ పిటిషన్ రెండోసారి హైకోర్టు ముందు విచారణకు రానున్న నేపథ్యంలో బాలాజీ మంత్రి పదవికి రాజీనామా చేయడం గమనార్హం.

## రాజ్యసభ అభ్యర్థులను ప్రకటించిన సమాజ్‌వాది పార్టీ



**టి మీడియా, ఫిబ్రవరి 13,లక్నో:** అఖిలేష్ యాదవ్ నేతృత్వంలోని సమాజ్ వాది పార్టీ (ఎస్‌పి) మంగళవారం ఉత్తరప్రదేశ్ రాజ్యసభకు తమ అభ్యర్థులను ప్రకటించింది. రామ్‌జీలాల్ సుమన్, జయాబచ్చన్, మాజీ ఐఎఎస్ అధికారి అలోక్ రంజన్‌లను నామినేట్ చేసింది. ప్రస్తుతం ఎంపిగా ఉన్న జయాబచ్చన్‌ను మరోసారి నామినేట్ చేయగా, అల్క్ రంజన్‌ను మొదటిసారి ఎంపిక చేసింది. రామ్‌జీ లాల్, జయా బచ్చన్, అలోక్ రంజన్‌లు తమ పార్టీ తరపున రాజ్యసభ అభ్యర్థులని, వారు నేడు నామినేషన్లు సమర్పించనున్నట్లు ఎస్‌పి ప్రతినిధి రాజేంద్ర చౌదరి తెలిపారు.ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో 2017లో 47 మంది ఎమ్మెల్యేలుండగా, ప్రస్తుతం ఆ సంఖ్య 108కి పెరిగింది. దీంతో ఎస్‌పి ముగ్గురు సభ్యులను రాజ్యసభకు నామినేట్ చేసే అవకాశం ఉంది.15 రాష్ట్రాల్లోని 56 రాజ్యసభ స్థానాలకు ఫిబ్రవరి 27న ఎన్నికలు జరగనుండగా, నామినేషన్ల దాఖలుకు ఫిబ్రవరి 15 చివరితేదీ. ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించి, అదే రోజు ఫలితాలు వెల్లడించనున్నారు.

## జాతర ఏర్పాట్లను పరిశీలించిన జిఎం



**టీ మీడియా, ఫిబ్రవరి 13, గోదావరిఖని:** గోదావరిఖని గోదావరి నది పరివాహక ప్రాంతంలో జరిగే సమ్మక్క సారాలమ్మ జాతర పనుల ఏర్పాట్లను మంగళవారం పరిశీలించి నిర్వాహకులకు ఆర్జివన్ జిఎం చింతల శ్రీనివాస్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జాతర వచ్చే భక్తుల కోసం జాతర ప్రాంగణంలో తాగునీటి సౌకర్యం అమ్మవారి దర్శనానికి వెళ్లే భక్తులకు ప్రత్యేక భారీ కేట్స్, విద్యుత్ సౌకర్యం, స్నాన ఘట్టాలు, ఆలయ ప్రాంగణంలో లైటింగ్ తదితర ఏర్పాట్ల కోసం అధికారులతో కలిసి పరిశీలించి అనంతరం మాట్లాడుతూ గోదావరి నదిలో నీరు నిండుగా ఉందని భక్తులు జాగ్రత్తగా స్నానాలు ఆచరించాలని కోరారు. ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మౌలిక వసతులు కల్పించి, త్వరితగతిన కేటాయించిన పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం సివిల్ నాగేశ్వరరావు, డీజిఎం ఏరియా వర్క్ షాప్ మదన్మోహన్, డివైస్ పి, వసంత్ కుమార్, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులను మభ్యపెట్టడానికే జాబ్ నోటిఫికేషన్లు

**- నారా లోకేష్**



**టీ మీడియా, పిబ్రవరి 13, పాతపట్నం :** ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్.. ఐదేళ్లు ఆ విషయమే పట్టించుకోకుండా తీరా ఎన్నికల ముందు జాబ్ నోటిఫికేషన్లు ఇస్తున్నాడని.. ఇది నిరుద్యోగులను మభ్యపెట్టడమేనని చెబుతూ మోసపోవద్దంటూ నిరుద్యోగులను లోకేష్ హెచ్చరించారు. లక్షల్లో ఖర్చు చేసి కోచింగ్ లు తీసుకుని జాబ్ నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువత కష్టాలు తనకు తెలుసని అన్నారు. ఒక్క రెండు నెలలు ఓపిక పడితే టీడీపీ, జనసేన ప్రభుత్వం ఏర్పడుతుందని, అప్పుడు ఏటా జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. మంగళవారం ఉత్తరాంధ్రలోని పాతపట్నంలో జరిగిన శంఖారావం సభలో నారా లోకేష్ మాట్లాడారు. శ్రీకాకుళం జిల్లా ప్రజల రక్తంలోనే పౌరుషం ఉందన్నారు. మంచి చేసిన వారిని జీవితాంతం గుర్తుపెట్టుకుంటారని, అన్యాయం చేసిన వారిని ఇక్కడే పాతిపెడతారని.. ఆ శక్తి కేవలం శ్రీకాకుళం జిల్లా ప్రజలకు మాత్రమే ఉందని మెచ్చుకున్నారు. జగన్ అంటే ఓ ప్రిజనరీ.. చంద్రబాబు అంటే విజనరీ తెలిపారు. జగన్‌ను చూస్తే ఓ ఖైదీ గుర్తుకొస్తాడని, చంద్రబాబును చూస్తే విజన్ ఉన్న నాయకుడు కనిపిస్తాడని అన్నారు. ఇటీవల జగన్ మీబిడ్డ మీబిడ్డ అని అంటున్నాడని చెబుతూ ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. మీ బిడ్డ అని ఎందుకు అంటున్నాడంటే.. పొరపాటున మళ్లీ గెలిచి అధికారంలోకి వస్తే నేను మీ బిడ్డను కదా మీ భూమి నాకు ఇచ్చేయండంటూ జగన్ గుంజుకుంటాడని లోకేష్ హెచ్చరించారు. చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేసినపుడు 200 కోట్ల అవినీతి జరిగిందని ప్రభుత్వం ఆరోపించిందని లోకేశ్ గుర్తుచేశారు. ఆ తర్వాత అది 275 కోట్లకు, నిన్న కాక మొన్న కేవలం 27 కోట్ల అవినీతి అంటూ అధికారులు చెబుతున్నారని ఆరోపించారు. 'మీ ప్రభుత్వ అవినీతి, మా చిత్తశుద్ధి' పై చర్చకు ఎప్పుడైనా సరే సిద్ధమని%ా% టైము డేటు ఫిక్స్ చేసి చెప్పాలంటూ జగన్‌కు లోకేష్ సవాల్ విసిరారు. 'మా నమ్మకం నువ్వే జగన్' అంటూ పలుచోట్ల బోర్డులు కనిపిస్తున్నాయని.. నిన్ను 'మీ అమ్మ, మీ చెల్లెలే మిమ్మల్ని నమ్మలేదు.. మమ్మల్నెలా నమ్మమంటావు' అంటూ జగన్ ను ప్రశ్నించారు. ఎన్నికల ముందు అమ్మను, చెల్లెను వాడుకుని అధికారంలోకి వచ్చిన తర్వాత వాళ్లిద్దరినీ మెడబట్టి బయటకు పంపించాడని ఆరోపించారు. ముఖ్యమంత్రి జగన్ సొంత చెల్లెలు షర్మిలతో పాటు వైఎస్ సునీత తమకు ప్రాణహాని ఉందంటూ పోలీసులకు ఫిర్యాదు చేసే పరిస్థితి వచ్చిందని గుర్తుచేశారు. ఇంట్లో ఉన్న మహిళలకే రక్షణ కల్పించలేని ఈ ముఖ్యమంత్రి మనకు రక్షణ కల్పిస్తాడా? అనేది ఇక్కడున్న మహిళలు ఆలోచించాలన్నారు.

## చక్రం తిప్పిన ఎమ్మెల్సీ కవిత,

**-అవిశ్వాసంపై వెనక్కి తగ్గిన కౌన్సిలర్లు**



**టి మీడియా, ఫిబ్రవరి 12,హైదరాబాద్:** బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో ఆ పార్టీకి చెందిన జగిత్యాల కౌన్సిలర్లు మంగళవారం నాడు హైదరాబాద్ లో భేటీ అయ్యారు. వైస్ చైర్మన్ పై కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం పెట్టిన నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్ రమణ నేతృత్వంలో కౌన్సిలర్లు ఎమ్మెల్సీ కవితతో కీలక మంతనాలు జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. పార్టీ అందరికీ అవకాశాలు ఇచ్చిందని, భవిష్యత్తులోనూ సమానావకాశాలు కల్పిస్తుందని తెలిపారు. రానున్న కాలంలో పార్టీ మరింత బలోపేతమై ప్రజల ఆశీర్వాదాన్ని సంపాదిస్తుందన్న విశ్వాసం ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీ అంటేనే క్రమశిక్షణకు మారుపేరని స్పష్టం చేశారు.అధికార పార్టీ చేస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలపై గట్టిగా పోరాటం చేయవలసిన ఈ తరుణంలో అందరూ కలిసికట్టుగా ప్రయాణం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కాబట్టి అవిశ్వాస తీర్మానంపై పునరాలోచన చేయాలని సూచించారు. దాంతో ఎమ్మెల్సీ కవిత సూచనల మేరకు అవిశ్వాస తీర్మానంపై వెనక్కి తగ్గాలని కౌన్సిలర్లు అక్కడికక్కడే నిర్ణయం తీసుకున్నారు. బుధవారం నాడు అవిశ్వాస తీర్మానంపై జరగబోయే ఓటింగ్ లో పాల్గొనబోమని కౌన్సిలర్లు ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పార్టీలు మారే కౌన్సిలర్ల సంఖ్య పెరుగుతోంది. దీంతో పలు జిల్లాలో అవిశ్వాస తీర్మానాల రచ్చ మొదలైంది. నల్లగొండ, వరంగల్ జిల్లాలో ఈ వ్యవహారం ఎక్కువగా ఉంది. అయితే బీఆర్ఎస్ కీలక నేతలు రంగంలోకి దిగి తమ కౌన్సిలర్లు చేజారిపోకుండా మంతనాలు సాగిస్తూ పార్టీ కోసం శ్రమిస్తున్నారు.ప్రస్తుత ఎమ్మెల్సీ హోదాలో లో ఉన్న కవిత పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాలున్నాయి. గతంలో ఆమె నిజామబాద్ నుంచి బరిలో నిలిచి గెలిచిన విషయం తెలిసిందే. అయితే ఈ సారి లోక్ సభ ఎన్నికలు కీలకాం కానుండటంతో ఏ పార్లమెంట్ నియోజకవర్గం నుంచ పోటీ చేస్తారు అనేది ఆసక్తిగా మారింది. అయితే టీకాంగ్రెస్ ఒకవేళ ప్రియాంకగాంధీ లేదా రాహుల్ గాంధీని పోటీకి దించితే, వారిపై కవిత పోటీ చేసే అవకాశాన్నట్టు తెలుస్తోంది.

## రామగుండం పోలీస్ కమిషనర్ గా ఎం శ్రీనివాసులు



**టీ మీడియా, ఫిబ్రవరి 13, రామగుండం:** రామగుండం పోలీస్ కమిషనర్ గా ఎం శ్రీనివాసులు ను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు సోమవారం 2006 బ్యాచ్ కి చెందిన ఎం శ్రీనివాసులును ప్రభుత్వం నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. వీరితో పాటు రాష్ట్రంలో 12 మంది ఐపీఎస్ అధికారులను సైతం ప్రభుత్వం బదిలీ చేసింది.

# తప్పులన్నీ చేసి సత్యహరిశ్చంద్రుడిలా మాట్లాడుతున్నరు





- అసెంబ్లీ కి రావడం చేత కావడం లేదు
- మెడిగడ్డ సందర్శించి న రేవంత్ టీమ్
- కేసీఆర్ కామెంట్స్‌కు దీటైన కౌంటర్

**టి మీడియా, ఫిబ్రవరి 13, మెడిగడ్డ :** నల్లగొండ బీఆర్ఎస్ పబ్లిక్ మీటింగ్‌లో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు ధీటైన కౌంటర్ ఇచ్చారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. తప్పులన్నీ చేసి ఇప్పుడు సత్యహరిశ్చంద్రుడిలా మాట్లాడుతున్నారని విమర్శించారు. కేసీఆర్ నిజంగా సత్య హరిశ్చంద్రుడే అయితే అసెంబ్లీకి రావాల్సి ఉండేనన్నారు. అలా రాకుండా కేసీఆర్ వ్యూహాత్మకంగా కాంగ్రెస్‌పై ఎదురు దాడి చేస్తున్నారని రేవంత్ ఫైర్ అయ్యారు.

క నల్లగొండ బీఆర్ఎస్ పబ్లిక్ మీటింగ్‌లో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు ధీటైన కౌంటర్ ఇచ్చారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. తప్పులన్నీ చేసి ఇప్పుడు సత్యహరిశ్చంద్రుడిలా మాట్లాడుతున్నారని విమర్శించారు. కేసీఆర్ నిజంగా సత్య హరిశ్చంద్రుడే అయితే అసెంబ్లీకి రావాల్సి ఉండేనన్నారు. అలా రాకుండా కేసీఆర్ వ్యూహాత్మకంగా కాంగ్రెస్‌పై ఎదురు దాడి చేస్తున్నారని రేవంత్ ఫైర్ అయ్యారు. మేడిగడ్డ బ్యారేజీలో కూలిన పిల్లర్లను సీఎం రేవంత్ రెడ్డి సహా మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మంగళవారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని లోపాలను ఎత్తి చూపారు సీఎం. ఇదే సమయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై ఓ రేంజ్‌లో ఫైర్ అయ్యారు. ఆయన చేసిన వ్యాఖ్యలకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.

### రేవంత్ కామెంట్స్ యధావిధిగా..

'కేసీఆర్ వ్యూహాత్మకంగా కాంగ్రెస్ పై ఎదురుదాడి చేస్తున్నారు. సత్యాహరిశ్చంద్రుడిలా మాట్లాడుతున్నారు. కేసీఆర్ నిజంగా సత్యహరిశ్చంద్రుడే అయితే అసెంబ్లీకి రావాల్సి ఉండే. కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించింది బీఆర్ఎస్సే. నల్లగొండ సభకు వెళ్లిన కేసీఆర్.. అసెంబ్లీకి ఎందుకు రాలేదు? నల్లగొండ దగ్గరా? అసెంబ్లీ దగ్గరా? కేసీఆర్ సభ పెట్టి సానుభూతి పొందాలని పొందాలని చూస్తున్నారు. మీ దోపిడీకి మేడిగడ్డ బలైంది. అన్నారం, సుందిళ్ల సున్నమైంది. సక్కగలేని తీర్మానానికి నీ అల్లుడు స్వాతిముత్యం ఎలా మద్దతు తెలిపారు? తీర్మాణంలో లోపాలుంటే మీరు వచ్చి సవరించాల్సి ఉండే. ముఖ్యమంత్రి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని సభకు వచ్చి చెప్పాలి. ఉద్యమ ముసుగులో మంది పిల్లలను చంపి మేము అధికారం చేపట్టలేదు. మేడిగడ్డ కుంగినా కేసీఆర్ ఎందుకు మాట్లాడలేదు. కాళేశ్వరం సమస్యను పక్కదారి పట్టించేందుకే నల్లగొండ సభ పెట్టారు. బాధ్యత విస్మరించి కేసీఆర్ సభకు రాకుండా పారిపోయారు. కుర్చీపోగానే కేసీఆర్‌కు ఫ్లోరైడ్ బాధితులు, నీళ్లు గుర్తుకొచ్చాయా?' అని కేసీఆర్‌పై సీఎం రేవంత్ ఫైర్ అయ్యారు.

### సభకు రావాలే..

'విపక్ష నేతగా కేసీఆర్ బుధవారం నాడు సభకు రావాలి. మీ స్వార్థం కోసం ప్రజలను వాడుకోవద్దు.కె ఆర్ ఏం బి విషయంలో ఏనుగు పోయింది తోక మిగిలింది. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి విషయంలో కేసీఆర్ బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారు. నీళ్లు నింపితే మేడిగడ్డ కుప్పకూలుతుంది. ఇంతపెద్ద లోపాన్ని చిన్న తప్పిదంగా చెబుతున్నారు. ఎల్&టీ సంస్థను బ్లాక్ చేయాలా? వద్దా? అసెంబ్లీకి వచ్చి కాళేశ్వరం ప్రాజెక్టుపై మీ స్టాండ్ చెప్పాలి. కేసీఆర్ ఓట్లు అడుక్కోవడానికి కొత్త అవతారం ఎత్తారు. ఇప్పుడు వీల్ ఛైర్ డ్రామా ఆడుతున్నారు. నల్లగొండ సభకు జనం రాకుంటే మహబూబ్ నగర్ నుంచి తీసుకెళ్లారు.' అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు సీఎం రేవంత్.

### బీజేపీ-బీఆర్ఎస్ ఒక్కటేనా?

ఇదే సమయంలో బీజేపీ నేతలపైనా ఫైర్ అయ్యారు సీఎం రేవంత్ రెడ్డి. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనా? ఆ రెండు పార్టీల ఎమ్మెల్యేలు ఒకే గ్రూప్‌నకు చెందిన వారా? అని ప్రశ్నించారు. మేడిగడ్డ సందర్శనకు అన్ని పార్టీల ఎమ్మెల్యేలను ఆహ్వానించామని, బీజేపీ ఎమ్మెల్యేలు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌తో కుమ్మక్కు అవడానికే ఇక్కడికి రాలేదని సీఎం రేవంత్ ఆరోపించారు.

## సీఎం రేవంత్‌ను కలిసిన జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్..



**టి మీడియా, ఫిబ్రవరి 12,హైదరాబాద్:** గ్రేటర్ హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌కు మరోసారి షాక్ తగిలింది. డిప్యూటీ మేయర్ దంపతులు సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. కాంగ్రెస్ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన మొదలు అనేక మంది బీఆర్ఎస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డిని కలుస్తున్నారు. తాజాగా హైదరాబాద్ డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ లు మర్యాదక పూర్వకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశామన్నారు. అయితే గత కొంత కాలంగా బీఆర్ఎస్?పై అసంతృప్తిగా ఉన్న శ్రీలత శోభన్ కాంగ్రెస్?లో చేరేందుకు సిద్దమైనట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ తరపున లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. అందులో భాగంగానే సికింద్రాబాద్ ఎంపీ టికెట్ ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటి వరకు ఎలాంటి స్పష్టత రానప్పటికీ భవిష్యత్తులో దీనిపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారం కోల్పోయిన మొదలు అనేక మంది ఆ పార్టీ నేతలు కాంగ్రెస్?లో చేరేందుకు సముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ముందుగా నలుగురు ఎమ్మెల్యేలు సీఎం రేవంత్?ను కలవడం అప్పట్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అయితే కేవలం తమ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని కోరామన్నారు. పార్టీ మారే ఉద్దేశం లేదని తెలిపారు. ఆ తరువాత జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కూడా సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. నగరంలోని పలు ప్రాజెక్టులకు సంబంధించిన విషయాలపై చర్చించినట్లు తెలిపారు.ఆ తరువాత కేటీఆర్?కు అత్యంత సన్నిహితుడుగా ఉన్న మాజీ హైదరాబాద్ నగర మేయర్ బొంతు రామ్మోహన్ కూడా ముఖ్యమంత్రిని కలిశారు. సికింద్రాబాద్ లేదా మల్కాజ్‌గిరి ఎంపీ టికెట్ ఆశిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో వినికిడి మొదలైంది. ఆయన కలిసిన వారం వ్యవధిలో డిప్యూటీ మేయర్ దంపతులు రేవంత్?ను కలవడంతో ఇంకెంతమంది పార్టీని వీడతారన్న సందేహం చాలా మందిలో తలెత్తింది. లోక్ సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ వ్యూహాలు సిద్ధం చేస్తోంది. గతంలో గ్రేటర్ పరిధితో చాలా తక్కువ సీట్లు సాధించిన హస్తం పార్టీ ఈ సారి హైదరాబాద్ పరిధిలో తన క్యాడర్?ను పెంచుకునేందుకు ప్రయత్నిస్తోంది. అందులో భాగంగానే ఈ కలయికలు జరుగుతున్నాయన్న చర్చ జోరుగా నడుస్తోంది. వీటిపై మరి కొన్ని రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## గవర్నర్ ప్రసంగాన్ని చదివిన స్పీకర్

**-భారతదేశ చరిత్రలో ఇదే తొలిసారి**



**టి మీడియా, ఫిబ్రవరి 12,చెన్నై:** తమిళనాడులో ప్రభుత్వం వర్సెస్ గవర్నర్ మధ్య వివాదం పీక్స్ కు చేరింది. ఎవరికి వారు తగ్గేదేలే అంటూ ముందుకుసాగుతుండటం చర్చనీయాంశంగా మారింది. తమిళనాడు గవర్నర్‌గా నియమితులైన ఆర్.ఎన్. రవి మొదటి నుంచి ప్రభుత్వానికి మింగుడు పడడం లేదు. అలాగే డీఎంకే ప్రభుత్వం కూడా గవర్నర్‌ను అస్సలు లెక్కలోకి కూడా తీసుకోవడం లేదు. ప్రభుత్వం కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలు, అసెంబ్లీలో ఆమోదం తెలిపిన తీర్మానాలు గవర్నర్ దగ్గరే నెలలు తరబడి పెండింగ్‌లో ఉంటున్నాయి. ఇదే ఇద్దరి మధ్య మనస్పార్థలకు కారణమవుతోంది. ఇదే అంశంపై బహిరంగంగా ముఖ్యమంత్రి స్టాలిన్, డీఎంకే ముఖ్య నేతలు గవర్నర్ రవి టార్గెట్‌గా విమర్శలు చేశారు. గత ఏడాది జనవరిలో గవర్నర్ రవి అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలు మరింత వివాదానికి కారణమయ్యాయి. ప్రభుత్వం ఇచ్చిన ప్రసంగంలో అక్కడ ఉన్న అంశాలను చదవకపోగా లేని అంశాలను ప్రస్తావించారు. అది కాస్తా వివాదంగా మారింది. ప్రసంగంలో ఉన్న అన్నా దురై, కరుణానిధి పేర్లను గవర్నర్ అసెంబ్లీలో చదవకపోగా తమిళనాడు అన్న పేరును మార్చాల్సిన అవసరం ఉంది.. తమిళగం అని మార్చాలి అంటూ ప్రసంగంలో తమిళనాడు అనే పదం ఉన్న చోట తమిళగం అని చదవడం వివాదంగా మారింది. డీఎంకే ఎమ్మెల్యే గవర్నర్ తీరును తీవ్రంగా తప్పుబట్టడంతో అర్ధాంతరంగా తన ప్రసంగాన్ని మధ్యలో నిలిపేసి వెళ్లిపోయారు.అయితే, తాజాగా.. బడ్జెట్ సమావేశాల వేదికగా స్టాలిన్ ప్రభుత్వం వర్సెస్ గవర్నర్ మధ్య మరోసారి వివాదం మరింత ముదిరింది. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభంలో ముందుగా గవర్నర్ ప్రసంగంతో మొదలవడం ఏ రాష్ట్రంలో అయినా ప్రొసీజర్ గా జరుగుతుంది. తమిళనాడు అసెంబ్లీలో సోమవారం గవర్నర్ తన ప్రసంగాన్ని మొదలు పెట్టేముందు పరిశీలించారు. అందులో అనేక అభ్యంతరాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజలను మోసం చేసేలా ఈ ప్రసంగం ఉందని అలాంటి ప్రసంగం చేయలేనని అన్నారు. అలాగే సభలో జాతీయగీతం నియమం కూడా సరిగా లేదని అంటూ తన ప్రసంగాన్ని ముగించారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రసంగాన్ని చదవకుండానే తన సీటులో కూర్చున్నారు.దీంతో ముఖ్యమంత్రి స్టాలిన్ గవర్నర్ కు వ్యతిరేకంగా తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అసెంబ్లీ స్పీకర్ అప్పావు ను ప్రసంగాన్ని చదవాలని కోరారు. దీంతో గవర్నర్ ప్రసంగాన్ని స్పీకర్ చదవడం మొదలుపెట్టారు. దీంతో గవర్నర్ సభ నుంచి వాకౌట్ చేసి వెళ్లిపోయారు. దేశ చరిత్రలో గవర్నర్ ప్రసంగాన్ని స్పీకర్ చదవడం ఇదే తొలిసారిగా చెబుతున్నారు. గవర్నర్ కు వ్యతిరేకంగా గతంలో గెట్ అవుట్ రవి అంటూ సోషల్ మీడియా వేదికగా ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు నినదించాయి. తాజా పరిణామాలతో మరోసారి గెట్ అవుట్ రవి నినాదం హ్యాష్ ట్యాగ్ గా మారింది. బీజేపీ, ఎడిఎంకె మినహా అన్ని పార్టీలు గవర్నర్ తీరుపై మండిపడుతున్నాయి.

## హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉండాలి

**- వైసీపీ నేత వైవీ సుబ్బారెడ్డి**



**టి మీడియా, ఫిబ్రవరి 12,విశాఖ:** హైదరాబాద్ కొంత కాలం ఉమ్మడి రాజధానిగా ఉండాలనేది మా ఆలోచన అని వైసీపీ నేత వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల తర్వత ముఖ్యమంత్రి, పార్టీ నాయకత్వం దీనిపై చర్చించి ఆలోచిస్తారన్న ఆయన.. రాజధాని కట్టే అవకాశం ఉన్నా.. ఐదేళ్లు తాత్కాలిక పేరుతో టీడీపీ కాలయాపన చేసింది.. రాజధానికి కట్టే ఆర్థిక వనరులు లేక.. విశాఖ రాజధానిగా ఏర్పాటు చేస్తే న్యాయపరమైన చిక్కులు ఎదురయ్యాయన్నారు. విశాఖ రాజధాని కార్య సాధన పూర్తయ్యే వరకు ఉమ్మడి రాజధాని ఉండాలనేది ఆలోచన.. విభజన చట్టం ప్రకారం మరికొంత కాలం హైదరాబాద్ ఉమ్మడిగా వుంటే రాష్ట్రానికి మేలు జరుగుతుందన్నారు.ఇక, రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంతో సఖ్యత అవసరం అన్నారు . ఈనెలాఖరు లోపు ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల చేస్తామని తెలిపారు. ఇప్పటికే ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలకు ఒకటి రెండు జోడించి మేనిఫెస్టో విడుదల చేస్తామని వెల్లడించారు.. వచ్చే ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల ఖరారు దాదాపు పూర్తయ్యిందని.. ఒకటి, రెండు స్థానాల్లో మార్పులు వుండే అవకాశం ఉంది.. తప్పితే పెద్దగా మార్పులు ఉండబోవు అన్నారు.. ఈ నెలాఖరు నాటికి మొత్తం ప్రక్రియ పూర్తి చేస్తాం అన్నారు. మరోవైపు.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ముగ్గురు రాజ్యసభ సభ్యులు గెలవడం ఖాయం అనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. రాజ్యసభ ఎన్నికల్లో టీడీపీ ఎన్ని ప్రయత్నాలు చేసినా వృథా అని వ్యాఖ్యానించారు.



## సాగర్ డ్యామ్‌ను పరిశీలించిన సేఫ్టీ అథారిటీ సభ్యులు

**టి మీడియా, ఫిబ్రవరి 12,హైదరాబాద్ :** కేంద్ర జల సంఘం కమిషనర్ రమేశ్‌కుమార్ ఆధ్వర్యంలో నాగార్జున సాగర్‌ను నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సభ్యులు, ఏపీ, తెలంగాణ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ 13,14,15 తేదీల్లో డ్యామ్ పరిశీలనలో భాగంగా సందర్శించారు.జనవరి 9న కేంద్ర జలశక్తి కార్యదర్శి నేతృత్వంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలులో భాగంగా జలాశయాన్ని 13 మంది సభ్యుల బఅందం పరిశీలించింది. అంతకు ముందు నాగార్జునసాగర్ డ్యాంకు చేరుకున్న బృందానికి నీటిపారుదల శాఖ అధికారులు స్వాగతం పలికారు.



## ఇసి తీర్పుపై సుప్రీంకోర్టుకు శరద్‌పవార్

**టి మీడియా, ఫిబ్రవరి 12,ముంబయి :** ఎలక్షన్ కమిషన్ (ఇసి) తీర్పుని సవాలు చేస్తూ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) వ్యవస్థాపకుడు శరద్‌పవార్ మంగళవారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఇటీవల శరద్‌పవార్ మేనల్లుడు అజిత్‌పవార్ నేతృత్వంలోని ఎమ్మెల్యే వర్గమే నిజమైన ఎన్‌సిపిగా గుర్తిస్తున్నట్లు ఇసి ప్రకటించింది. అలాగే ఎన్నికల గుర్తు 'గోడ గడియారం' ను కూడా వారికే కేటాయిస్తున్నట్లు వెల్లడించింది. అయితే డిప్యూటీ సిఎం అజిత్ పవార్ ఇప్పటికే సుప్రీంకోర్టులో కేవియట్ పిటిషన్‌ను దాఖలు చేశారు. శరద్ పవార్ దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌పై ఏవైనా ఉత్తర్వులు జారీ చేసే ముందు విచారణ జరపాలని కోరారు. శరద్ పవార్‌పై తిరుగుబాటు ప్రకటిస్తూ.. అజిత్ పవార్ వర్గం మహారాష్ట్రలో అధికారంలో ఉన్న ఏక్‌నాథ్ షిండే–దేవేంద్రఫడ్నవీస్ (శివసేన –బిజెపి) సంకీర్ణ ప్రభుత్వంలో చేరిన సంగతి తెలిసిందే.




## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**- సైబర్ క్రైమ్ సిఐ జె. కృష్ణమూర్తి**

**టి మీడియా, ఫిబ్రవరి 13, గోదావరిఖని :** రామగుండం పోలీస్ కమిషనరేట్ సైబర్ క్రైమ్ ఏసిపి ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ సీఐ జే.కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మంగళవారం గోదావరిఖని మార్కండేయ కాలనీలోని గాంధీ డిగ్రీ కాలేజీలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ కానిస్టేబుల్స్ ఓ. శ్రీను,యు.కుమార్,కె.వెంకటేష్,గాంధీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రవీందర్ పాల్గొన్నారు.



కరాటిలో గ్రాండ్ ఛాంపియన్షిప్ సాధించిన విద్యార్థిని అభినందించిన విజయ డైరీ డిడి ధనరాజ్

## 6వ స్టేట్ లెవెల్ చోటో ఖాన్ కరాటే ఛాంపియన్షిప్ 2024

**టి మీడియా, ఫిబ్రవరి 13,ఖమ్మం :** ములుగు జిల్లాలోని ఏటూరు నాగారంలో గిరిజన భవనం ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డిపార్ట్మెంట్ ఏజెన్సీ భవనంలో కరాటే పోటీలు జరిగినవి. ఈ పోటీలో మాస్టర్ లోకేష్ గ్రాండ్ ఛాంపియన్షిప్ సాధిచాడు. విజయ డైయిరి డిప్యూటీ డైరెక్టర్ జి ధనరాజ్ అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో మేనేజర్ సిద్దేశ్వర రావు, మురళి, భాస్కర్ పాల్గొన్నారు.



## కేంద్రం ప్రతిపాదనను తిరస్కరించిన ఆప్ ప్రభుత్వం

**టీ మీడియా, పిబ్రవరి 13, న్యూఢిల్లీ :** రైతులను నిర్బంధించేందుకు ఢిల్లీలోని స్టేడియంను తాత్కాలిక జైలుగా మార్చాలన్న కేంద్రం ప్రతిపాదనను ఆప్ ప్రభుత్వం తిరస్కరించింది. బవానాలోని రాజీవ్‌గాంధీ స్టేడియాన్ని తాత్కాలిక జైలుగా మార్చాలని కేంద్రం ఆప్ ప్రభుత్వాన్ని కోరింది. రైతుల డిమాండ్లు వాస్తవమైనవని, శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతిపౌరునికి రాజ్యాంగం కల్పించిందని తెలిపింది. రైతులను అరెస్ట్ చేయడం సరికాదని ఢిల్లీ హోంమంత్రి కైలాష్ గెహ్లాట్ కేంద్ర ప్రభుత్వానికి సమాధానమిచ్చారు. వాస్తవానికి రైతుల సమస్యలను పరిష్కరించేందుకు వారిని చర్చలకు ఆహ్వానించాలని గెహ్లాట్ పేర్కొన్నారు. దేశానికి అన్నదాతలైన రైతులను అరెస్ట్ చేయడమేమిటని కేంద్రాన్ని నిలదీశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ తప్పుడు నిర్ణయంలో తాము భాగస్వామ్యులం కాలేమని అన్నారు. పంటలకు కనీస మద్దతు ధర, రైతులకు పెన్షన్, బీమా ప్రయోజనాలతో పాటు పలు డిమాండ్లను నెరవేర్చాలంటూ రైతులు ఢిల్లీ ఛలో కార్యక్రమానికి పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. కేంద్రంతో రైతు సంఘాల నేతలు జరిపిన పలు రౌండ్ల చర్చలు విఫలమయ్యాయి.

# దమ్ముంటే ఈ 9 ప్రశ్నలకు సమాధానం చెప్పండి

### -ఏపీ పిసిసి చీఫ్ వై ఎస్ షర్మిల

**టి మీడియా, ఫిబ్రవరి 13,విజయవాడ:** తనపై వ్యక్తిగత విమర్శలు కాకుండా.. తాను అడిగే 9 ప్రశ్నలకు సమాధానం చెప్పాలని వైసీపీ నేతలకు.. ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సవాల్ విసిరారు..

గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి 52 వేల పోస్టులతో మెగా డీఎస్సీ వేస్తే.. ఆయన వారసుడిగా చెప్పుకొనే జగన్ అన్న కేవలం 6 వేల పోస్టులతో దగా డీఎస్సీ చేశారని విమర్శించారు. దీనిపై ప్రశ్నిస్తే తనపై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని, అలాంటి వైసీపీ నాయకులు, వాళ్లను వెనకేసుకొచ్చే వైసీపీ సోషల్ మీడియాకు ఆమె 9 ప్రశ్నలు సంధించారు..

**1.2019 ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు 25 వేల టీచర్ పోస్టుల భర్తీ ఎక్కడ ?**

**2. ఐదేళ్ల నోటిఫికేషన్ ఇవ్వకుండా కాలయాపన ఎందుకు చేశారు ?**

**3. ఎన్నికలకు నెలన్నర ముందు 6 వేల పోస్టుల భర్తీ చేయడంలో ఆంతర్యం ఏమిటి ?**

**4. టెట్, డీఎస్సీ కలిపి నోటిఫికేషన్ ఇస్తే అభ్యర్థులు దేనికి ప్రిపేర్ అవ్వాలి ?**

**5. నోటిఫికేషన్ ఇచ్చిన 30 రోజుల్లో పరీక్షలు పెట్టడం దేశంలో ఎక్కడైనా ఉందా ? టెట్‌కి 20 రోజులు, తర్వాత డీఎస్సీ మధ్య కేవలం 6 రోజుల వ్యవధా..?**

**6. వైఎస్సార్ హయాంలో 100 రోజుల గడువు ఇచ్చిన సంగతి వారసుడు జగన్‌కి గుర్తులేదా ?**

**7. ఇచ్చిన సిలబస్ ప్రకారం ఒక్కో అభ్యర్థి 150 పుస్తకాలు చదవాలని మీకు తెలియదా ?**

**8. రోజుకి 5 పుస్తకాలు చదవడం అభ్యర్థులకు సాధ్యపడే పనేనా ?**



**9. మానసిక ఒత్తిడికి గురిచేసి నిరుద్యోగులను పొట్టన పెట్టుకోవాలని కుట్ర చేస్తున్నారా ? ఇది కక్ష్య సాధింపు చర్య కాదా?**

నవ రత్నాలు, జాతి రత్నాలు అని చెప్పుకొనే జగన్ అన్న, ఆయన చుట్టూ ఉండే సకల శాఖ మంత్రులకు దమ్ముంటే ఈ 9 ప్రశ్నలకు సమాధానం చెప్పాలంటూ షర్మిల సవాల్ విసిరారు.

# న్యాయ సంహిత సెక్షన్ 106 రద్దు చేయాలి

### -ఎఐఆర్‌టిడబ్ల్యు ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మయ్య

**టి మీడియా, ఫిబ్రవరి 13,తాడేపల్లిగూడెం:** (పశ్చిమగోదావరి జిల్లా :ఆటో డ్రైవర్లకు ప్రమాదకరంగా ఉన్న భారత న్యాయ సంహిత సెక్షన్ 106 రద్దు చేయాలని ఆలిండియా రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మయ్య డిమాండ్ చేశారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం సుందరయ్య భవనంలో మంగళవారం కాట్రేడ్డి వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గతంలో ఉన్న ఐపిసిలోని 304 సెక్షన్ ప్రకారం డ్రైవర్లకు ప్రమాదం జరిగినప్పుడు ఉన్న అవకాశాన్ని తీసేసి డ్రైవర్లకు భారీ జరిమానా, శిక్షలు వేసే విధంగా నూతన చట్టాలను తీసుకొచ్చారని విమర్శించారు. దేశవ్యాప్తంగా పది కోట్ల మంది రవాణా రంగం మీద ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. అటువంటి రంగాన్ని పెద్ద పెద్ద కంపెనీలకు అప్పగించడానికి ప్రభుత్వం సిద్ధమైందన్నారు. దేశంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు డ్రైవర్లు మాత్రమే కారణమని, అందుకోసం కొత్త చట్టాలను తీసుకొస్తున్నామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం సరికాదన్నారు. రోడ్ల ప్రమాదాలకు కారణం డ్రైవర్లు మాత్రమే కాదని, జాతీయ రహదారుల నిర్మాణ లోపం ఉందని చెప్పారు. ప్రమాదాలు జరిగితే వాటి కారణాలను పరిశీలించే కమిటీలను వేయడం లేదన్నారు. డీజిల్, పెట్రోల్ ధరలు విపరీతంగా పెంచడంతో రవాణా రంగ కార్మికులపై విపరీతమైన భారం పడిందన్నారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 16న దేశ వ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ సభలో సిఐటియు జిల్లా కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు, బంకురు ప్రసాద్, గాజుల నాగేశ్వరరావు, పోతు వెంకటరమణ, పి సురేష్ మాట్లాడారు.




